

విశాలాంధ్ర శ్రీకాకుళం

మంగళవారం 9, సెప్టెంబర్ 2025

పేదల బియ్యం అక్రమ రవాణా

పలాస టోల్ గేట్ వద్ద బియ్యం పట్టివేత

కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు తరలించిన లారీ..!

విశాలాంధ్ర-పలాస: టెక్కలి నుంచి ఒడిస్సా బరంపురం కు లారీలో తరలిస్తున్న 11 టన్నుల ప్రభుత్వం పేదలకు సరఫరా చేస్తున్న పౌర సరఫరాల బియ్యంను ఆదివారం రాత్రి పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సమీపంలో లక్ష్మీపురం టోల్ గేట్ వద్ద పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నారు. ఈ విషయంపై పోలీసు వర్గాలు దర్యాప్తు జరుగుతున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం రాష్ట్రమంత్రి అనుచరుడికి చెందినదని ప్రచారం జరుగుతుంది. టోల్ గేట్ వద్ద పట్టుబడిన బియ్యాన్ని రాజకీయ ఒత్తిళ్లతో వదిలేయడానికి ప్రయత్నాలు చేశారని తెలుస్తోంది. ఈలోగా పోలీసులు సమాచారం అందడంతో రంగ ప్రవేశం చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పిడిఎస్ రైస్ (రేషన్ బియ్యం) గా గుర్తించి సరుకుతో సహా వాహనాన్ని కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు తరలించారు. డ్రైవర్, క్లీనర్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం పలాస మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. సోమవారం పలాస మండల పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి రావు సిబ్బందితో కలిసి కాశీబుగ్గ పోలీసు స్టేషన్ కు చేరుకొని వాహనంలో ఉన్న బియ్యం బస్తాల్లోని కొంత బియ్యాన్ని తీసి నిశితంగా పరిశీలించి ప్రభుత్వ పౌర సరఫరాల బియ్యంగా నిర్ధారించారు. బియ్యంతో సహా వాహనాన్ని సీజ్ చేసి 6 ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి విలేకరులకు తెలిపారు.

కోటబొమ్మాళి ఏఎంసీ డైరెక్టర్‌గా చింతాడ భీమారావు

ఘనంగా సత్కరించిన మంత్రి అచ్చంనాయుడు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సంతబొమ్మాళి మండలం చింతాడపేట (ఉద్దండపాలెం) గ్రామానికి చెందిన, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతాడ భీమారావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నిమ్మడలో గల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు క్యాంపు కార్యాలయంలో, సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో నిరంతరము కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ చింతాడ భీమారావు మంత్రి అచ్చంనాయుడు ను శాలువలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. మంత్రి అచ్చంనాయుడు చింతాడ భీమారావును అభినందిస్తూ, పదవీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ భీమారావును, మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, సంతబొమ్మాళి మండలం మాజీ జడ్పిటిసి బాడాను రమణమ్మ, కోటబొమ్మాళి ఏఎంసి చైర్మన్ బగాది శేషగిరిరావు, చింతాడపేట గ్రామానికి చెందిన యువకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్-14, అండర్-17 విభాగాలలో ఈనెల 9న మంగళవారం కబడ్డీ, బాడ్మింటన్, యోగ అలాగే 10న బుధవారం వాలీబాల్, కోకో, చెస్ ఎంపికలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు పి హేమారావు తెలిపారు. ఈ రెండు రోజులు మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 వరకూ మాత్ర మే ఎంపికలు జరుగుతాయని విద్యార్థులు గమనించగలరని అన్నారు. మండలంలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఈఓ బి. వెంకటరమణ, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. గజేంద్ర రావు తెలిపారు.

మమ్మల్ని ఆదుకోండి.. సహాయం అందించండి

అమ్మానాన్న దూరమై సాయం కోసం ఎదురు చూస్తున్న అక్క తమ్ముడు

విశాలాంధ్ర-టెక్కలి: మమ్మల్ని ఎవరైనా సహాయం చేసి ఆదుకుంటారా అని ఎదురుచూస్తున్న అక్క తమ్ముడు. వివరాల్లోకి వెళితే మండలంలోని అక్కవరం గ్రామానికి చెందిన మురపాల. భవాని డిగ్రీ ప్రథమ సంవత్సరం తమ్ముడు దుర్గాప్రసాద్ ఇంటర్ చదువుతున్నాడు. చిన్నతనంలోనే తండ్రికి దూరం అయ్యారు. ఇప్పుడు తల్లి సిమెంట్ పనికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందింది. తల్లితండ్రులకు దూరం అయ్యిన పిల్లలు ఇప్పుడు ఒంటరిగా ఉన్నారు. ఒకసైడ్ చదువు మరో ప్రక్క ఎలా బ్రతకాలో తెలియక, ఎటువంటి స్థోమత లేక బిక్కుబిక్కుమంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. భవానికి పెళ్లి సంబంధం కూడా కుదిరింది అంట. పేదరికంతో కూడిన పిల్లలు ఇప్పుడు చదువు కోసం ఉండడానికి దాతలు సహాయం కోరుకుంటున్నారు. మీలో సేవా దృకపదం ఉంటే ఈ పిల్లలకు మీకు కలిగిన సహాయం అందించి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

ప్రతిష్టాత్మకంగా కొత్తమ్మ తల్లి జాతర : మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కోటబొమ్మాళిలో కొలువైన కొత్తమ్మ తల్లి జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో ఈసారి కూడా సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి సమక్షంలో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ త"అమ్మ వారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రముఖ ఆలయాల తరహాలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలని, శోభాయాత్ర, గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్, ఫైర్‌వర్క్స్, హెలికాప్టర్ రైడింగ్ వంటి కార్యక్రమాలను భవ్యంగా నిర్వహించాలన్నారు. ఆలయానికి రంగులు వేయడం నుంచి కొత్తపేట వరకు విద్యుత్ అలంకరణ ఆకర్షణీయంగా ఉండాలి. ఆహ్వానాలు అందరికి చేరేలా చూడాలన్నారు. రోజూ 25 వేల మందికి అన్నదానం మజ్జిగతో కలిపి నిర్వహించాలని , చిన్నపిల్లలకు పాలు, భక్తులకు మంచినీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లు, బారికేడ్లు, టెంట్లు, లౌడ్‌స్పీకర్లు, డ్రోన్ కెమెరాలు, ఎల్‌ఈడి స్క్రీన్లు, ఆన్‌లైన్ సిస్టమ్, శానిటేషన్, మెడికల్ క్యాంపులు, ఫైర్ ఇంజిన్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పోలీసు బందోబస్తు అన్నీ విభాగాల సమన్వయంతో జరిగేలా చూడాలి. జాతరలో నిర్బంధ వసూళ్లు జరగకుండా దేవాదాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. గత సంవత్సరం లాగానే ఈసారి కూడా భక్తులకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి" అని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఏపీ దళిత మహాసభ లావేరు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశంలో రణస్థలం, లావేరు మండలాల నుంచి దళిత నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రణస్థలం, లావేరు మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులుగా వల్ల నీలయ్య, ప్రధాన కార్యదర్శిగా ముక్కు రాము, గౌరవ అధ్యక్షులుగా సాకేటి పోతయ్య, ఉపాధ్యక్షులుగా యమాల గోపాల్, బోనెల పరశురాం, సామాధుల రమణ, కార్యదర్శులుగా మామిడి జగదీష్, లండ రామప్పడు, మజ్జి సుధాకర్, కుప్పిలి నవీన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుప్పిలి పైడిరాజు, కోశాధికారిగా కోంద్రు రాంబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ దళిత మహాసభ లావేరు మండల శాఖ అధ్యక్షులుగా నేతల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంట్లాన మారీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఉప్పాడ చలపతి రావు, డోకో రామకృష్ణ, బోనెల రవి, కార్య దర్శిలగా డాకి రామారావు, గంధవరపు పైడి రాజు, లుట్ట సూర్య నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి శ్రీను, కోశాధికారి రాకోటి ఆదినారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ దళిత నాయకులు పల్ల అప్పన్న, దుక్క ఆదినారాయణ, దత్తి గోవింద, టి సూరప్పడు హాజరయ్యారు.

యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు శూన్యం

- ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు
- రైతుల సమస్యల పరిష్కరించకపోతే పోరాటం తప్పదు
- సీపీఐ నాయకులు బొత్స సంతోష్, టి. తిరుపతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: యూరియా, డీఏపి వంటి ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు టి. తిరుపతిరావు లు అన్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో బాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. యూరియాతోపాటు వారికి అవసరమైన ఎరువులు అందించకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బందికి గురిచేస్తుందని అన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్ కు యదేచ్ఛంగా తరలిస్తున్నారని, జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ జిల్లాలో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఎరువులు సక్రమంగా అందించకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో పెత్తందారులు యూరియా పై అదనంగా సొమ్మును కలిపి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నప్పటికీ విజిలెన్స్, ప్రభుత్వాధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. బ్లాక్ మార్కెట్లో విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోనందునే ఈ పరిస్థితి అని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి రైతాంగానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లబ్బ రాజు, బమ్మిడి రాంబాబు, సత్యం నాయుడు, ఎల్.రమణ, శ్రీనివాసరావు, బమ్మిడి రాజు, మాధవ, అప్పారావు, వేణు, సత్యం కన్నయ్య, రాజారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనానికే ప్రభుత్వ ప్రాధాన్యత

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం రూరల్: రైతులు ఎరువుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. సోమవారం శ్రీకాకుళం మండలం తండేం వలసలోని రైతు సేవా కేంద్రంలో ఎరువులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ఈ మేరకు మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో 23 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, త్వరలో మరో 3 వేల మెట్రిక్ టన్నులు రానున్నాయని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు కూడా రాష్ట్రానికి 9.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేటాయించడానికి కేంద్రం అంగీకరించిందని, కాబట్టి రబీ కోసం ఇప్పుడే ఎరువులు నిల్వ చేసుకో వాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు. వరి పంటలో యూరియా వాడకంపై మంత్రి అచ్చె న్నాయుడు కీలక సూచనలు చేశారు. పంటకు మూడు సార్లు, ఒక్కోసారి 25 కిలోలకు మించి యూరియా వేయకూడదని హెచ్చరించారు. అధికంగా వాడితే ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఉంటాయని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని, ముఖ్యంగా రెండో దశలో దీనిని ఉపయో గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మా ట్లాడుతూ వ్యవ సాయ శాఖ సూచనలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నా రు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గం దరగోళం సృష్టించే వారి మాటలు నమ్మకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, పీ ఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసా ద్, జిల్లా జి ల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వా మి, తహసీల్దార్ గణపతి, ఎంపీడీవో శైలజ, మాజీ ఎంపీపీ గొండు జగన్నాథరా వు, సర్పంచ్ కూర్మా రావు పాల్గొన్నారు.

అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించినవైసీపీ నేతలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఈనెల 9వ తేదీ మంగ ళవారం టెక్కలిలో రైతు సమస్యలపైన యూ రియా కొరతపై జరుగు రైతు ర్యాలీకి సంబంధించి అన్నదాత పోరు పోస్టర్ ను సోమవారం కోటబొమ్మాళి మండల వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. వైసీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు టెక్కలి అంబేద్కర్ జంక్షన్ నుంచి ఆర్డి ఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని, రైతు సమస్యల పైన యూరియా కొరత పైన రైతాంగానికి అండగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైఎస్ ఆర్సీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు , మండల పార్టీ అధ్యక్షులు హేమ సుందర్ రాజు, యం.పీ.పీ ఉమా మల్లయ్య, జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు, నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షులు వినోద్, బిసిసెల్ అధ్యక్షులు పేడాడ వెంకటరావు, వాలంటీర్లు విభాగం అధ్యక్షు డు జనార్ధన్ రెడ్డి, వైస్ యంపీపీ దుక్క రోజా రామ కృష్ణ, జిల్లా సెక్రటరీలు, సర్పంచ్లు, ఎమ్పీటీసిలు, మండల విభాగాల అధ్యక్షులు కాళ్ళ సంజీవ్, కవి టి రామరాజు, విశ్వనాథ రెడ్డి, గణపతి స్వామి, పంకు రామం, చిరంజీవి, తలగాన గణపతి, శివారెడ్డి, సతీష్, పొన్నాడ మోహన్, కొండాల సిమ్మయ్య, తుల సి నాయుడు, దామోదర్, రాము పాల్గొన్నారు.

శాంతియుతర్యాలీని విజయవంతం చేయండి

- ఉత్తరాంధ్ర నాయకుడు జామి శ్రీకాంత్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సెప్టెంబర్ 10 వ తేదీ బుధవారం విజయవాడ ధర్నాచౌక్ వద్ద, ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జెఏసి, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగబోయే శాంతియుత ర్యాలీని, సమావేశాన్ని, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లైబ్రరీ సైన్స్ నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని, ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నాయకుడు జామి శ్రీకాంత్ బాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ ఈ ర్యాలీ ద్వారా లైబ్రరీ సైన్స్ నిరోద్యుగులు ఎదురుకుంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా లైబ్రేరియన్స్ నియామకాలు లేకుండా ఉన్నాయని, దీనివలన ఈ కోర్స్ చేసిన వారు నియామక వయస్సు కూడా దాటిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి మూడు జిల్లాల లైబ్రరీ సైన్స్ నిరోద్యోగులు 10 వ తేదీ బుధవారం విజయవాడలో జరగబోయే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

గొర్లెపాడు పంచాయతీలో అక్రమణలు తొలగించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం గొర్రెపాడు పంచాయతీలో అక్రమణలు తొలగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి కోరారు. ఈ మేరకు సోమవారం కవిటిలోని తహసీల్దార్ కార్యలయంలో జరిగే గ్రీవెన్స్లో తహసీల్దార్ బెహరా మురళీమోహన రావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పంచాయతీలో సర్వే నెం. 167లో సున్నాకోల చెరువు, సర్వే నెం.105 లో గొర్రెగుండం చెరువు, సర్వే నెం.114/3 తవుడు బంగ్లా చెరువు,సర్వే నెం.197-1లో పశువుల మేసే పోరంపోగు, సర్వే నెం.136/5లో సంత స్థలం, సర్వే నెం.105/1 నుండి 4 కాలువలు, ఆర్మీ జవాన్ భూములు కూడా అన్యాక్రాంతం కావడినవి. ఈ అక్రమాలపై పలు మార్లు అధికారులకు తెలియజేసినా చర్యలు తీసుకోలేదు. తమరు వీటిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుక్కళ్ళ ఆరేలమ్మ, సిపిఐ నాయకులు అయినింటి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి వైద్యం ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి అవసరం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-పోలాకి: పేదవాడు వైద్యం ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం దీర్ఘాశి గ్రామంలో పాగోటి సూర్యారావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి, సీఎం సహాయనిధి నుంచి రూ.510230/- మంజూరు చేయించారు. స్థానిక నాయకులతో ఎమ్మెల్యే కలిసి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచేది ముఖ్య మంత్రి సహాయనిధి అని, దీని ద్వారా ఎన్నో కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందు తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ పథకా న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు మాజీ సర్పంచ్ పల్లి సూరిబాబు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చం నాయుడును కలిసిన ఏఐ, సిఈఓ తులసిరావు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడును, బ్రైట్ కోన్ ఏఐ సీఈవో (అమెరికా) చింత తులసిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. కోటబొమ్మాళి మండలం నిమ్మడలో గల మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలిసిన అనంతరం, స్థానిక నిరుద్యోగులకు చేయూతనిచ్చి, ఉపాధి కల్పిం చాలనే ఆలోచన ఉందని తెలియజేశారు. ఈ విషయమై మంత్రి సానుకూలం గా స్పందించారు. ఆయనతోపాటు సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం పంచాయతీ, మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకుడు బెండి అరుణ్ కుమార్ టిడిపి నాయకులు ఉన్నారు.

వెలవెలబోతున్న ప్రైవేట్ బస్సులు

విశాలాంధ్ర కొత్తూరు . మహిళాల కు ఆర్టీసీ బస్ ల్లో ఉచిత ప్రయాణ సా కార్యాన్ని ప్రభుత్వం కల్పించడం తో ఈ ప్రాంతంలో తిరుగుతున్న ప్రైవేట్ బస్సు లు ప్రయాణికులు లేక వెల వెల బోతున్నాయి కొత్తూరు. ప్రాంతంలో. వివిధ రూట్లలో పది వరకు ప్రైవేట్ బస్సులు రోజు వారిగా తిరుగుతున్నాయి పట్టుమని పది మంది ప్రయాణికులు ఈ ప్రైవేట్ బస్సు ల్లో ప్రయాణించడం లేదు అనీ ప్రైవేట్ బస్సుల నిర్వాహకులు వాపోతున్నారు కొత్తూరు బత్తిలి రూట్లో తిరుగుతున్న ఆటోల పరిస్థితి అంతే,ఆటో లే మా జీవన భృతి ఆర్టీసీ లో మహిళాలుకు ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించాడంతో. మా కుటుంబం రోజు వారి ఖర్చు లు కె ఇబ్బందులు పడ వ లసి వస్తుంది అనీ ఆటోడ్రైవర్లు వాపోతున్నారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరు తున్నారు

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో సంప్రోక్ష పూజ కార్యక్రమాలు

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూ రు మండలం శ్రీముఖలింగం శ్రీమతికేశ్వర స్వామి ఆల యంలో భాద్రపద మాసం పాడ్యమి సోమవారం సంప్రోక్ష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడినందున దానికోసం స్వామి ఆలయమంతా కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారి జాము నుండి శుద్ధిచేసి అనంతరం వేదమంత్రాల మధ్య ఆలయ ప్రాంగణం గర్భగుడి సంప్రోషాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అర్చకులు పాల్గొన్నారు.

8 కేజీల గంజాయి స్వాధీనం : ముగ్గురి నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు నింధితులను వేరు వేరు కేసులలో అరెస్టు చేశామని కాశీబుగ్గ డిఎస్పి వి.వెంకట అప్పారావు తెలిపారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఒక కేసులో నెల్లూరుకు చెందిన నయ్యదుల్తాస్, బడ్డిపూడి అరుణ కుమారి లు వర్ణాఖిమిడిలో షేక్లపూర్ వద్ద నుం చి ఆరు కిలోల గంజాయిని కొనుగోలు చేసి నెల్లూరులో విక్ర యించేందుకు పలాస రైల్వే స్టేషన్ వద్ద సిద్దంగా ఉండగా వారిని అరెస్టు చేయడం జరిగిందని, మరో కేసులో ఒరిస్సా గజపతి జిల్లా శాంతినగర్ కు చెందిన శశిధర మలి రెండు కిలోల గంజాయిను నెల్లూరు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా పలాస రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేశామని, ఈ రెండు కేసులలో ఎనిమిది కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని, ముగ్గురు నింధితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయనతో పాటు కాశీబుగ్గ సిఐ వి.సూ ర్యనారాయణ, ఎస్సై ఎస్.నర్శింహమూర్తి పాల్గొన్నారు.

వరకట్నం వేధింపుల కేసులో నలుగురి అరెస్ట్

విశాలాంధ్ర-ఆమదాలవలస: చిట్టివలసకు చెందిన నగిరి పూర్ణ ఇటీవల భర్త అత్తమామల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయమే ఆమదా లవలస పోలీ సులు దర్యాప్తు నిర్వహించి నలుగురిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి వివేకానంద తెలిపారు. ఈ విషయ మై సోమవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 17వ తేదీన పెద్దల సమక్షంలో సంది కుదిం చినప్పటికీ పెళ్లిలో ఒప్పుకున్న 50 సెంట్లు పొలం తక్షణమే తన పేరు వ్రాయించాలని భర్త సాయి పల్లి మధుసూ దనరావు వేధించేవాడని ఆమె మరణ వాంగ్మూలంలో తెలిపింది. పెళ్లయి నాలుగు నెలలకే వారి పెళ్లి బంధం దిగిపోవటం వెనుక భర్తతో పాటు అత్త మామ మరిది ఉన్నా రని ఆ నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామని డిఎస్పి వివరించారు. రెండవ తేదీన తన కన్నవారి ఇంటి వద్ద పొలంకి వేసేందు కు ఉంచిన పురుగులు మందును మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో పూర్ణ సేవించిందని ఇది గమనించిన తల్లిదం డ్రులు వెంటనే ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అయి నప్పటికీ ఆమె చికిత్స మృతి చెందింది. పోలీస్ దర్యాప్తు నిర్వ హించి బాధితులను అదుపులోకి తీసుకునిఅరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఆయనతోపాటు ఎస్ఐ సనపల బాలరాజు ఉన్నారు.

డీజీపురంలో ఎరువుల విక్రయదారుడుపై కేసు

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం డోలగోవిందపురంలో ఎరువులను లైసెన్స్ లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న లడ్డుకేశవ పాత్రోపై విజిలెన్స్ అధికారులు సోమవారం 6ఎ కేసు నమోదు చేశారు. అతనికి సంబంధించిన గొడౌన్‌లో 18 బస్తాల యూరియా, 17 బస్తాల కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ 13 బస్తాలు ఉండటాన్ని గమనించారు. కొద్దిమంది రైతులకు విక్రయిస్తున్నట్లు తెలుసుకుని కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ ఎన్.రమేష్, వ్యవసాయాధికారి కె.సురేష్ తెలిపారు.

యూరియా కొరతపై కూటమి ప్రభుత్వం చర్యలు శూన్యం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కె.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసన్నపేట: యూరియా, డిఏపి ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, ఎరువుల కొరతపై కూటమి ప్రభుత్వం చర్యలు శూన్యమని సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొన్న శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో యూరియా కొరతపై సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు యధేచ్ఛగా తరలిస్తున్నారని తెలిపారు. అంతేకాక పట్టణంలోని కొంత మంది పెత్తందారులు యూరియాపై అదనంగా సొమ్మును కలిపి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నప్పటికీ విజిలెన్స్, ప్రభుత్వాధికారులు, పోలీసులు చొద్యం చూస్తు న్నారని దుయ్యబట్టారు. బ్లాక్ మార్కెట్‌లో ఎరువుల విక్రయాలు అరికట్టినట్లయితే రైతులకు ఈ సమస్య నేడు తలెత్తదని, శ్రీకాకుళం వ్యవసాయాధారిత జిల్లా అని చెప్పుకునే ప్రజాప్రతినిధులు, రైతాంగానికి సకాలంలో ఎరువులు అందికపోవటం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, నెయ్యిల నారాయణరావు, ఎస్.టి.వి.మధుసూధనరావు, లవకుమార్, భాస్కరరావు, రాజు, కుమార్, చిన్ని, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మార్కెట్ లో ఎరువుల అమ్మకాలు..?

విశాలాంధ్ర-పలాస-మందస: రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్న వరి పంట చేతికొచ్చే సమ యంలో సకాలంలో ఎరువులు అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎరువుల కొరత రావడం రైతులకు సరిపోయే ఎరువులు దొరకకపోవడం పంట చేతికి వస్తుందో లేదోనని దిక్కులు చూస్తు న్నారు. లైసెన్సు పొందిన ప్రైవేటు ఎరువుల డీలర్ల కు రైతు సేవా కేంద్రాలకు ప్రభుత్వం సర ఫరా చేసిన యూరియా డిఏపిలను అక్రమ వ్యాపా రులు కొంతమంది రాజకీయ ముసుగు వీరులు బ్లాక్ మార్కెట్ కు తరలించి ప్రస్తుతం గ్రామాల్లో అధిక రేట్లకు ఎరువులను రైతులకు విక్రయిస్తు న్నారు. ముఖ్యంగా రైతు సేవ కేంద్రాలకు సరఫరా అయిన యూరియా డిఏపి అక్కడక్కడ రాజకీయ చోటా నాయకులు వ్యవసాయ ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి పక్కదారి పట్టించి వేరే ప్రాంతాలకు తరలించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేసిన ఎరువులు డి ఏ పి రైతులు దరికి పూర్తిస్థాయిలో సక్రమంగా చేరకపోవడంతో ప్రైవేటు డీలర్లు అక్రమ వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఎరువులు డి ఏపి అమ్మకాలు చేస్తున్నారు. పలాస నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపు కొత్తూరు మండలాలు ఉన్నాయి ఈ మండలాల పరిధిలో ఎరువులు డిఏపి బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మందస,హరిపురం ప్రాంతాల్లో ప్రభుత్వ లైసెన్సు పొందిన ప్రైవేటు ఎరువుల డీలర్లు మరియు ఇదే మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల నుంచి అక్రమంగా కొంతమంది చోటా రాజకీయ నేతలు సంపాదించిన యూరియా డీపీపీలు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు రైతులకు అమ్మకాలు చేస్తున్నారు. యూరియా బస్తా ఒకటి 700 రూపాయల నుంచి వెయ్యి రూపాయలు వరకు అమ్మకాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది.ఈ విషయం వ్యవసాయ శాఖ ఉద్యోగులకు తెలిసిన రాజకీయ పలుకుబడి ఉండటంతో చర్యలు తీసుకునేందుకు సాహసించలేకపోతున్నారు బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్న ఎరువులు గ్రామాల్లో రహస్య ప్రాంతాల్లో నిల్వ ఉంచుతున్నారు. లైసెన్సు పొందిన ప్రైవేటు డీలర్లు యూరియా డి ఏ పి తదితర రకాల సరుకులు పూర్తిగా బ్లాక్ చేసి తమ తమ షాపుల్లో సరుకు నిల్వ లేకుండా చేశారు. వీరి షాపుల్లో యూరియా డిఏపి నిల్వ లేకపోయినా రైతులు ఈ వ్యాపారులకు సరుకు అడిగిన వెంటనే వేరే ప్రాంతాల్లో నిల్వ చేసిన యూరియా డిఏపి తెచ్చి రైతులకు అధిక రేట్లు ఇస్తున్నారు.ప్రభుత్వా రేటు కన్నా మూడు నుంచి నాలుగు రెట్లు వరకు ధరలు పెంచి యూరియా డి ఏ పి అమ్మకాలు చేస్తున్నారు

డీలర్లకు చెందిన షాపులు గోడౌన్ల కు తనిఖీలకు వెళ్లిన పర్యవేక్షణ అధికారులకు తమ వద్ద స్టాకు లేదంటూ పక్కదారి పట్టిస్తున్నారు నకిలీ జాబితాను తయారుచేసి రైతుల పేర్లు వారికి అందజేస్తున్నారు. కాగా పలాస, మందస హరిపురం, వజ్రపుకొత్తూరు ప్రాంతాల్లో కాలం చెల్లిన ఎరువులు డిఏపి క్రిమిసంహారక మందులు అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంవత్సరాల తరబడి ఇటువంటి వ్యాపారం లైసెన్స్ పొందిన డీలర్లు చేస్తున్నప్పటికీ వీరిపై నిఘా కొరవడింది వివిధ రకాల కంపెనీల పేర్లతో సొంతంగా తయారు చేసుకున్న గోనెసంచుల్లో యూరియా డి ఏ పి తదితర రకాల సరుకులు నింపి అమ్మకాలు చేస్తున్నారు. వీటితో పాటు కాలం చెల్లిన క్రిమి సంహారక మందులు కూడా వేరే పరికరాల్లో వేసి తేదీ సంవత్సరం స్టిక్కర్లు అంటించి తాజా సరుకులు కింద అమ్మకాలు చేస్తున్నారు. ఈ మండలంలో నకిలీ యూరియా డిఐపి క్రిమిసంహారక మందులు వివిధ రకాల కంపెనీల స్టిక్కర్లు అంటించి అమ్మకాలు సంవత్సరాల తరబడి జరుగుతున్నప్పటికీ నిఘా వర్గాలు దృష్టి పెట్టలేకపోతున్నాయి. తక్షణమే జిల్లా ఉన్న అధికారులు తగు చర్య తీసుకుని వీటి బారి నుంచి రైతులను మరియు వ్యవసాయ పంటలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

వెలవెలబోతున్న ప్రైవేట్ బస్సులు

విశాలాంధ్ర కొత్తూరు . మహిళాలకు ఆర్టీసీ బస్ల్లో ఉచిత ప్రయాణ సౌకార్యాన్ని ప్రభుత్వం కల్పించడం తో ఈ ప్రాంతంలో తిరుగుతున్న ప్రెవేట్ బస్సులు ప్రయాణికులు లేక వెల వెల బోతున్నాయి కొత్తూరు. ప్రాంతంలో. వివిధ రూట్లాలో పది వరకు ప్రెవేట్ బస్సులు రోజు వారి గా తిరుగుతున్నాయి పట్టుమని పది మంది ప్రయాణికులు ఈ ప్రెవేట్ బస్సుల్లో ప్రయాణించడం లేదు అనీ ప్రెవేట్ బస్సుల నిర్వాహకులు వాపోతున్నారు కొత్తూరు బత్తిలి రూట్లో తిరుగుతున్న ఆటోల పరిస్థితి అంతే,ఆటో లే మా జీవన భృతి ఆర్టీసీలో మహిళా లుకు ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించాడంతో. మా కుటుంబం రోజు వారి ఖర్చులకే ఇబ్బందులు పడవలసి వస్తుంది అనీ ఆటో డ్రైవర్లు వాపోతున్నారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు

జిల్లాలో ఎరువులు కొరత, రైతులు పడిగాపులు

అఖిల భారత కిసాన్ మహాసభ(ఎఐకేయం) డిమాండ్

విశాలాంధ్ర-పలాస: రైతు సమస్యల పరిష్కారంలో కూటమి సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అడ్డాలోనే జిల్లాలో రైతులు ఎరువులకు ఇబ్బందులు పడుతున్నారని అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా కన్వీనర్ మద్దిల రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పలాస మండలం బొడ్డపాడు రైతు సేవా కేంద్రంలో ఎరువుల పంపిణీపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అంతంత మాత్రంగా ఏర్పాటు చేసిన యూరియాతో పాటు ఉద్దాన ప్రాంతానికి జీడి, కొబ్బరికి అవసరమైన ఎరువులు అందించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులను కృత్రిమ కొరతను సృష్టించి.యూరియాను బ్లాక్ మార్కెట్లో యథేచ్ఛగా తరలిస్తున్నారని తెలిపారు, జిల్లాలో రైతులు అత్యధికంగా 80శాతం వరి సాగుచేస్తున్నారని.ప్రారంభ దశలో 40శాతం నత్రజనితో మిళితమైన యూరియా అవసరం ఉందని తెలిపారు.వీటిని సరఫరా చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని, రైతులకు కనీసం ఒక బస్తా యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారన్నారు. యూరియాపై రూ. 650, డీఏపీపై రూ.1650 అదనంగా బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నప్పటికీ ప్రభుత్వాధి కారులు, విజిలెన్స్ శాఖాధికారులు, పోలీసులు బాధ్యతా రహిత్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం, మరియు జిల్లా హార్టికల్చరల్ అధికారులు వెంటనే స్పందించి వరి, జీడి కొబ్బరి లకు సంబంధించిన రసాయనిక, మరియు సేంద్రియ ఎరువులు, పురుగు మందులు రైతు సేవా కేంద్రం ద్వారా సబ్సిడీ రేట్లకు విక్రయించాలని డిమాండ్ చేశారు..

ఐదు కుటుంబాలకు ఒక బస్తా యూరియా లబోదిబోమంటున్న రైతులు

విశాలాంధ్ర-సోంపేట: గతంలో రైతాంగం ఎన్నడూ ఎదుర్కోని ఎరువుల సంక్షోభం ప్రస్తుతం నెలకొంది. ప్రస్తుత ఖరీఫ్ వరిసాగుకు ఉత్తేజం ఇవ్వాల్సిన యూరియా, డీఏపీ వంటి ఎరువులు సరిగ్గా లభ్యం కాకపోవడంతో రైతులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా మాత్రమే అరకొరగా అందిస్తుండగా కంచిలి మండలంలో యూరియా సరఫరా అత్యంత దయనీయంగా ఉందని ఆ మండల రైతులు చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా ఆయా గ్రామాల్లో ఒక్కొక్క యూరియా బస్తా ఐదుగురు రైతులు సర్దుకోవాలంటూ అధికారులు చేపడుతున్న నిర్వాకం ప్రతి ఒక్కరినీ నిర్వీర్వపరుస్తుంది. పొలంలో పంట కోసం ఎటు వెళ్లినా ఎరువు దొరక్కపోవడం, ప్రభుత్వం ఈఏడాది రైతులకు రిక్తహస్తం చూపించడంతో రైతులు చెందుతున్న ఆందోళన అంతా ఇంతా కాదు. ఐదు కుటుంబాలకు ఒక బస్తా యూరియా సర్దుబాటు చేసుకోవాలంటే ఒక్కొక్కరికి వచ్చే పది కేజీల యూరియా పంటకు ఎలా సర్దుబాటు చేయాలంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఆ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదిన రామారావు రెండు వారాలుగా జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్‌కు హాజరై సమస్య పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ సరైన ప్రతిస్పందన లేకపోవడంతో ఈరోజు సోమవారం కూడా శ్రీకాకుళంలో గ్రీవెన్స్‌కు వెళ్లడం గమనార్హం. మరోవైపు రైతులు రాష్ట్రంలో ఎరువులు ఎక్కడా దొరక్కపోవడంతో పక్కనున్న ఒరిస్సా ప్రాంతాలకు కూడా ఎరువుల కోసం వెళ్లి అధిక ధరలు చెల్లించి అరకొరగా తెచ్చుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఒరిస్సా ప్రాంతంలో యూరియా బస్తా 5 నుంచి 6వందలకు కొనుగోలు చేసి కొంత మంది రైతులు తెచ్చుకోవడం గమనిస్తే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో విశదమవుతుంది. మరోవైపు కంచిలి మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ వద్ద సోమవారం ఉదయం నుంచి యూరియా దొరుకుతుందన్న సమాచారంతో రైతులు భారీ సంఖ్యలో హాజరై పూటంతా ఎదురు చూసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో రైతులు లబోదిబోమంటూ నిరాశతో వెనుదిరిగారు. ఒకవైపు అధికారులు టన్నుల కొద్ది యూరియా మండలాలకు సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నప్పటికి రైతులు ఆందోళన ఇప్పటికీ తగ్గకపోవడం గమనిస్తే అసలు ఎరువులు వస్తున్నాయా, లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలు 9వ తేదీన రైతు పోరుబాట పేరుతో ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

సకాలంలో యూరియా అందించేందుకు కృషి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సకాలంలో రైతాంగానికి యూరియా అందించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని కరగాం గ్రామంలో రైతాంగానికి యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల ఇతర దేశాలతో జరిగిన స్వల్ప వివాదాల కారణంగా మన దేశానికి యూరియా రావటంలో జాప్యం జరిగిందని తెలిపారు. పంటలకు యూరియా వేసినంత మాత్రాలన అధిక దిగుబడులు రావని, తక్కువ మోతాదులో వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరగాం పంచాయితీ సర్పంచ్, పంగ బావాజీనాయుడు, తహశీల్దార్, ఎం.సత్యన్నారాయణ, వ్యవసాయశాఖ ఏ.డి, ఎల్.వెంకట మధు, పిఏసియస్ అధ్యక్షులు, భైరి భాస్కరరావు, టీడిపి నాయకులు, వంగ శ్రీరాములు, పాగోటి అప్పలనాయుడు, శిమ్మ లక్ష్మణరావు, సాధు ఆనందరావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు సూరిబాబుకి సన్మానం

విశాలాంధ్ర సంతబొమ్మాలి. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన సంతబొమ్మాలి మండలం, లక్ష్మీపురం గ్రామ ప్రభుత్వ ఎంపీపీ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబుకు, సోమవారం ఆ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తితోపాటు, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యమై పలు సేవలు అందిం చినందుకు గాను సన్మానం చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, సంతబొమ్మాలి ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ లు, జె. చిన్నవాడు, డి. అర్జునుడు, సంతబొమ్మాలి మండలం ఏఎంసీ చైర్మన్ కూశెట్టి కాంతారావు సన్మానం చేస్తూ, అవార్డు ప్రధానం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గ్రామస్తులు పాఠశాలలో పూలమాలలు, సాలువలు తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు, గ్రామ పెద్ద తంగి రమణ, స్కూల్ కమిటీ చైర్మన్ కింజరాపు జగ్గారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతోనే ప్రగతి

విశాలాంధ్ర-కవిటి: సంపూర్ణ అక్షరాస్యతతోనే గ్రామాలు ప్రగతి సాధిస్తాయని కరస్పాండెంటు బల్లెడ కృష్ణారావు అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటిలోని భారతీయ విద్యా కేంద్రం వారి ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో అతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.కరస్పాండెంటు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రతీ రోజు పాఠశాలకు పంపించడం,వారి విద్యా ప్రగతి ఏ రోజుకారోజు పరిశీలించడం, ప్రోత్సహించడం వంటి పనులు చేసినప్పుడు విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానాచార్యులు ఎం. శిరీష, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, డిల్లీరావు, సుహాసిని, జ్యోతి, అంజలి, ఝాన్సీ, మాదికమ్మా, రాజేశ్వరి, లక్ష్మిసరిత, నిర్మల,ధర్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ విద్యార్థుల రెండో సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ అధికారులు సోమవారం విడుదల చేశారు. బీఈడీ పరీక్షలకు 1,031 మంది హాజరుకాగా 933 మంది ఉత్తీ ర్ణులై 90.49 శాతం ఫలితాలు సాధించారు. అలాగే బీపీఈడీ పరీక్షలకు 296 మంది హాజరుకాగా 227 మంది, డీపీఈడీ పరీ క్షలకు 48 మంది హాజరై 28 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల వివరాలను వర్సిటీ వెబ్సైట్, జ్ఞానభూమి పోర్టల్లో అంద బాటులో ఉంచారు. ఫలితాలపై ఎలాంటి సందేహాలున్నా 15 రోజుల్లో పునః మూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల విభాగం డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్...

- స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళ సాధికారత సంక్షేమానికే మొదటి ప్రాధాన్యంగా కూటమీ సర్కార్ ముందుకు పోతుందని, స్త్రీ శక్తి పథకం మహిళలకు ఒక వరం అని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కూటమి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి సూపర్ సిక్స్... సూపర్ హిట్ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ముఖ్యమంత్రిగా ఆయన చూపి న దూరదృష్టి, అంకితభావం, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించా రని అన్నారు. టీడిపి పాలనలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అందులో భాగంగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే, మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తులు హక్కులు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేశారన్నారు. అప్పట్లో రెండు రూపాయల కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాల అమలుచేసి పేదల జీవి తాల్లో వెలుగు నింపిన మహా వృక్షం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అదే దారిలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా శక్తి, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సదుపాయం వల్ల లక్షలాది ఆడబిడ్డలు, మహిళలు, చిన్న వ్యాపారస్తులు కూలీలు ప్రయోజనం పొందు తున్నారని వివరించారు. ఆడబిడ్డకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వతంత్రం కల్పించడం ద్వారానే నిజమైన సమాజ పురోగతి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిం చారని అన్నారు. అప్పటి టీడిపి హయాంలో ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉండేదని, మహిళలు పొయ్యల పొగతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించి దీపం పథకం ద్వారా 10 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చి అప్పట్లో చరిత్ర సృష్టించారని వివరించారు. ఆ పథకం ద్వారా నేడు దీపం-2 క్రింద ఏడాదిలో 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. ఆనాడు ఎన్టీఆర్ చూపిన మార్గంలోని ముఖ్య మంత్రి చంద్రబాబు మహిళా సాధికారత కుటుంబాన్ని కోసం, సామాజిక న్యాయం కోసం, అభివృద్ధి కోసం,ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని మహిళలకు వివరించారు. గత వైకాపా పాలన మొత్తం అరాచకాలతో కొనసాగిందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారని వివరించారు. అప్పటి వైకాపా పాలనలో ప్రతి పథకాన్ని కుంభకోణాల మయంగా మార్చారని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోతుందని, జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మహిళల పట్ల తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వితంతువులకు పెన్షన్ పెంపు, తల్లికి వందనం పథకం, ఆడబిడ్డలు భవిష్యత్తు కోసం ప్రత్యేకమైన సంక్షేమ చర్యలు, అలాగే గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయ బడిన అంగన్వాడీలు సౌకర్యాలతో పాటు జీతాల పెంపుదల, అలాగే గ్రాడ్యుటీ అమలు, మహిళల కోసం ప్రత్యేకంగా ఇంజ నీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ఇవన్నీ తెలుగుదేశం పార్టీ మహిళలు సంక్షేమంపై చూపుతున్న అంకిత భావానికి నిదర్శనమని తెలిపారు. రానున్న యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన రాష్ట్రానికి అవసరమని తెలిపారు.

మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్థితి మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. అంతకుముందు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు వివరించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి. విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు,బిజెపి నాయకులు పేడాడ సూరపు నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, రాష్ట్ర కాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, ఎన్ని శ్రీదేవి, బోయన సునీత, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, సరుబుజ్జిలి మండల నాయకులు పైడి మురళీమోహన్, పొందూరు టిడిపి మండల నాయకుడు చిగురుపల్లి రామ్మోహన్ రావు, కింజరాపు సుప్రియ, రెడ్డి గౌరీ, కూన సత్యనారాయణ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ సత్య నారాయణ పర్యవేక్షించారు. భారీ బహిరంగ సభకు వచ్చిన ప్రజలకు సౌకర్యాలు రవికుమార్ నేతృత్వంలో విద్యాసాగర్ ఆచరణ చేపట్టారు. మహిళలకు భోజన సదుపాయం కల్పించారు.

పాగోటి ప్రభాకర్‌ను పరామర్శించిన జెడ్పీటీసి, డా.ధర్మాన

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని కంబకాయ గ్రామంలో ఉన్న సీనియర్ వైసిపి నాయకులు, పాగోటి ప్రభాకరరావును సోమవారం పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య పరామర్శించారు. ఇటీవల కాలంలో ప్రభాకరరావుకు గుండె శస్త్రచికిత్స జరిగింది. ఈ సందర్భంగా డా.కృష్ణచైతన్య పరామర్శించి, విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, కనపల శేఖర్‌రావు, సురంగి నర్సింగరావు, సతివాడ రామినాయుడు, నేతింటి రాజేశ్వరరావు, పాగోటి భరత్, దుల్ల వెంకటరమణ, బొబ్బాది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని పెద్దతామరాపల్లి నందిగాం గ్రామాల్లో ఉన్న ప్రైవేటు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు సోమవారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. ఎరువుల నిల్వ, దస్త్రాలను పరిశీలించారు. తనిఖీ చేసిన వారిలో విజిలెన్స్ ఎస్ఐ రామారావు, ఏఈఈ ప్రేమ్ కుమార్, వ్యవసాయాధికారి శ్రీకాంత్ వర్మ ఉన్నారు.

రైతులకు ఎరువుల కొరత లేదు తహసిల్దార్ టి కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-పలాస: ఖరీఫ్ సీజన్లో రైతులు అవసరాల మేరకు ఎరువులు ఎక్కడ కొరత లేకుండా చూస్తున్నామని పలాస తహసిల్దార్ టి. కళ్యాణచక్రవర్తి అన్నారు. సోమవారం మండలం మాకన్నపల్లి, బొడ్డపాడు, అల్లుకోల సచివాలయాల్లో రైతులకు అధికారుల ఆధ్వర్యంలో ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతాంగానికి సకాలంలో ఎరువులు అందడం లేదనే ఫిర్యాదుపై జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి రైతాంగానికి అవసరాలకు సరిపడే ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఎరువులు కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఎరువులు నిండుకున్న తక్షణమే ఎరువులు తెప్పించి రైతులకు ఎకరాకు 25 కిలోల బస్తాను అందించడం జరుగుతుందన్నారు. అలాగే కాశీబుగ్గ ప్రైవేటు ఎరువులు దుఖాణాలకు వచ్చిన ఎరువులను తాము వరిశీలించి క్రమబద్ధంగా రైతులు పంపిణీ చేసే విదంగా వ్యాపారులు చర్యలు చేపట్టామన్నారు. ఆయనతో పాటు ఇన్చార్జి ఎంపిడిఓ మెట్ట వైకుంఠ రావు, ఎఓ పోలారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణగా శక్తి మెబైల్ యాప్ కాశీబుగ్గ డి.ఎస్.పి వి.వెంకట అపారావు

విశాలాంధ్ర-పలాస: మహిళలకు రక్షణగా శక్తి మెబైల్ యాప్ ఉపయోగపడుతుందని కాశీబుగ్గ డిఎస్పి వి.వెంకట అపారావు అన్నారు. సోమవారం సూర్యతేజ, అక్షర ఎస్సై నరసింహమూర్తి లు జూనియర్ కళాశాలలో ఆయన శక్తి యాప్ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మీ మెబైల్స్ లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని, ఆపద, అత్యవసర సమయంలోనే పోలీసులు సహాయం పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, భద్రత, రక్షణ కోసం ఈ యాప్ ను అందుబాటు లోనికి తీసుకువచ్చిందన్నారు. మహిళలు అత్యవసర సంయంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దానేటి పద్మజ కామేశ్వ రరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నారు.

అప్రంటీస్ తో మెరుగైన ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: అప్రంటీస్ తో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఐటీఐల ఇనిస్టిట్యూట్ మేనేజ్మెంటు కమిటీ చైర్మన్ ఎంవీ రమణమూర్తి అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో ప్రధాన మంత్రి జాతీయ అప్రంటీస్ మేళాను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అప్రంటీస్ తప్పనిసరిగా చేయాలన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు, జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి ఆర్. సురేష్కుమార్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. 214 మంది హాజరుకాగా, 13 కంపెనీల్లో 79 మందిని అప్రంటీస్ కోసం ఎంపిక చేశారు.

డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస ప్రభు త్వ డిగ్రీ కళాశాల లో అర్థ శాస్త్ర విభా గం ఆధ్వర్యం లో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సోమవా రం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఎస్. ఎన్.స్వామి విద్యార్థుల నుద్దేశించి మాట్లా డుతూ అక్షరాస్యతా దినోత్సవ ప్రాధాన్యత ను వివరించారు. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు డిజిటల్ అక్షరా స్యత సాధించాలని సూచించారు. అర్థ శాస్త్ర విభాగాధిపతి ఉషా పద్మిని డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి అవసరమైన నైపు ణ్యాలు పెంచుకో వాలని, సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, పోటీ ప్రపంచం లో తగిన విధంగా నాలెడ్జ్ సంపా దించాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు సాయి కుమార్, శ్రీనివాస రావు, రాజ శేఖర్, బాల రాజు, జగ న్నాధ రావు, ప్రసాద రావు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వారధి పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారాధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఈవో ధనుంజయ మజ్జి పర్యవేక్షణలో విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన, డిబేటు పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థులు పి.మురహరి, ఆర్.చరణ్ ప్రథమ స్థానం కనీసం చేసుకున్నారు. డిబేటు పోటీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి విద్యార్థులు ఎస్.డిల్లేశ్వరి, పి.కీర్తి, బి. ఆశ్రిత ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నవారు జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని ఎంఈవో ధనుంజయ మజ్జి తెలిపారు. విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.విశ్వనాథం, సీఆర్ఎంటీ పి.హేమారావు, ఐఈ ఆర్పీ ఎల్. కృష్ణారావు, ఉపాధ్యాయులు బాలక.శ్రీనివాసరావు, రామచంద్రారావు, ఎం.గోపి, గంగ య్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొసం రైతు లు ఆందోళన

విశాలాంధ్ర. కొత్తూరు. ఎరువులు కోసం కొత్తూరు రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన కు దిగారు సోమవారం వివిధ గ్రామలుకు చెందిన రైతులు యూరియా ఇతర ఎరువు లు కొనుగోలు కు మండల కేంద్రం కొత్తూరు చేరుకున్నారు గ్రోమోర్ ఎరుపు ల షాప్ వద్ద కొనుగోలు కు భారులు తీసారు ఉన్న స్టాక్ తక్కువ లైన్ లో ఉన్న రైతు లు ఎక్కువ కావడం తో భయపడిన డీలర్ షాప్ మూసి వేశారు దింతో రైతులు నాలుగు రోడ్లుకూడలి లో రాస్తారకోకు దిగారు రైతు ల ఆందోళన ను తెలుసు కున్న తహసీల్దార్ ఏవో లు రైతు ల వద్ద కు వచ్చి నచ్చ జెప్పి ప్రతి రైతు కు ఒక యూరియా బస్తా వంతున ఇచ్చే విధంగా నచ్చజేప్పి ఏర్పాటు చేసారు

రైతులందరకి యూరియా అందేలా చూస్తాం

ఆర్.డి.ఓ. సాయి ప్రత్యూష

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మం డల కేంద్రంలో సోమవారం సాయంత్రం శ్రీకాకుళం ఆర్. డి. ఓ సాయి ప్రత్యూష రైతులతో యూరియా కొరతకు సంబందించి ఆరా తీశారు. పలువురు రైతులు యూరియా అందలేదని, ఇప్పుడు మూడో దఫా యూరి యా చల్లవలిసి ఉన్నా....! ఇప్పటివర కు పలువురు రైతులకు ఒక్కమారు కూడా అంద లేదని అన్నారు. వర్షాలు ఎక్కువైతే యూరి యా చల్లిన ఉపయోగం ఉండదని, పొలాలలో నీరు పెరుగుతుందని, గట్లు కూడా పోల్చలేని పరిస్థితి అని అన్నారు. ప్రత్యూష స్థానిక తహసీల్దార్ తో మాట్లాడి ఎవరెవరికి యూరియా పూర్తిగా అందలేదో ఆ జాబితా తయారు చెయ్యమని తెలిపారు. తహసీల్దార్ మధుసూదన్ రావు మాట్లాడుతూ, సరుబుజ్జిలి మండలంలో వరి సాగు ముందస్తు కాలంలో పంట వస్తుందని, మొరో వారం, పది రోజుల్లో యూరియా అందించాలని అన్నారు. ప్రత్యూష సానుకూలంగా స్పందించి త్వరలోని ఎరువులు వచ్చేవిదంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ శాఖ అధికారి, స్థానిక రైతులు, పలువురు స్థానిక రైతులు పాల్గున్నారు.

అంబావిల్లిలో కంటి వైద్యం

విశాలాంధ్ర-హిరమండలం: మండలంలోని అంబావిల్లి గ్రామములో సోమవారంఅంబావిల్లి ప్రాధమిక పాఠశాల వద్ద అమ్మన్న చారిటబుల్ అధ్యక్షుడు తంగి రమేష్ అద్వ ర్యంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి వారి సారథ్యంలో ఉచిత కంటి వైద్యం మరియు సాధారణ వైద్య పరీక్షలు డాక్టర్ కె ఈశ్వరరావు, మరియు డాక్టర్ హారిక నిర్వహించారు మొత్తం 63 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు ఉచితముగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెమ్స్ హాస్పిటల్ సిబ్బంది, అంబావిల్లి గ్రామస్థులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సకాలు అందజేత

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నతలో గత ఏడాది 10వ తరగతిలో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సాధించిన కరుణ, మేఘనాథం, కర్తీకలను జగతి గ్రామానికి చెందిన రిటైర్డు డీఎస్పీ శమళ్ల వెంకట వర ప్రసాద్, ఇన్చార్జి హెచ్ఎం బి. వెంకటేశ్వరరావులు నగదు బహు మతులు అందజేశారు. వచ్చే ఏడాది మరింత మంది. మంచి మార్కులు సాధిం చాలని కోరారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన మురళీ ప్రకాష్కు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులకు నగదు పారితోష్కం అందజేసిన విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావుకు ఉపాధ్యాయ సిబ్బంది స్కూల్ కమిటీ, విద్యార్థులు సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెప్పల రవి, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మణ మూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది, పెద్దలు దిక్కల బాబురావు, కవిటీ చైర్మన్ బి.శాంతమూర్తి పాల్గొన్నారు.

రైతు సంఘాల నాయకులతో కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: యూరియా సకాలంలో అందక జిల్లా రైతాంగం ఇబ్బందు లు పడుతున్న నేపద్యం లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పండ్కర్ సోమవారం జిల్లా లోని పలు రైతు సంఘాల నాయకులతో కలక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి లండ వెంకటరావు మాట్లాడుతూ జిల్లా లో సకాలంలో వరికి యూరియా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే పడుతున్న వర్షాలతో చాలా చోట్ల వరి పంట మునకకు గురైంది అన్నారు. కొన్ని శివారు ప్రాంతాలకు సకాలంలో నీరు అందని పరిస్థితి కూడా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. పంటకు గిట్టు బాటు ధర కూడా లేక రైతులు నష్టపోయారని, ఇప్పుడు సకాలం లో ఎరువులు లేక పంట ఏమౌతుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వ పెద్దలు చొరవ చూపి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి యూరియా కొరత లేదని, త్వరలో మరింత యూరియా జిల్లాకు వస్తుందని, రైతాంగ సమస్యల పరిష్కారానికి పూర్తి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అన్నాజీ పలు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాపై అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట: మండలంలోని మామిడిపల్లి, తాళ్లభద్ర, పలాసపురం రైతు సేవా కేంద్రాలను వ్యవసాయ సంచాలకులు టి.భవానీశంకరరావు, తహశీల్దార్ బి.అప్పలస్వామి, మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి సోమవారం పరిశీలించారు. ఆయన కేంద్రాల్లో ఎరువుల సరఫరా తీరును పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంకా అవసరమైన రైతులకు యూరియా అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

అప్పులతో సతమతమై ఉరి వేసుకున్న యువకుడు



విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలోని 16వ వార్డు డాబాల వీధిలో గూడెడ ఉపేంద్ర (28) ఉరి వేసుకుని మృతి చెందారు. అతనికి భార్య సుశీల ఇరువురి చిన్నారులు ఉన్నారు. మూడేళ్ల క్రితం పాలవలసకు చెం దిన సుశీలను ఉపేంద్ర పెద్దల సమక్షంలో వివాహం చేసుకొని ఆమదా లవలస డాబాల వీధిలో నివాసం ఉంటున్నారు. భార్య కిరాణా షాప్ లో పనిచేస్తుంది. కుటుంబ పోషణకు కొంతమేర అప్పులు చేసినట్లు తెలు స్తోంది. తాళలేక భార్య లేని సమయంలో ఇంట్లో గెడ వేసుకుని ఆమె చీర తో స్లాబ్కు ఉన్న హుక్ కి ఉరి వేసుకొని మృతి చెందారు. భార్య వచ్చి తలుపులు కొట్టి తీయమని ఎంత అరిచినా స్పందన లేకపోవడంతో ఇరు గు పొరుగులకు సమాచారం ఇచ్చింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వేలిముద్రలు అక్కడ లభ్యమైన ఆధారాలు సేకరించారు. యువకుని మృతికి గల కారణాలు తెలుసుకునే పనిలో పోలీస్ సిబ్బంది ఉన్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సనపల బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో మీద పడిన తాటి చెట్టు - ఊపిరి పీల్చుకున్న ప్రజల

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రం లో సోమవారం సాయంత్రం కురిసిన వర్షం కారణంగా రామ్ తీర్థాలు జంక్షన్ హై స్కూల్ సమీపంలో రామ్ తీర్థం నుండి నెల్లిమర్ల వెళ్లే రోడ్డు లో ఆటో వెళ్తుండగా ఒక్కసారిగా ఆటో మీద అక్కడ ఉన్న తాటి చెట్టు పడింది. అప్పుడు ఆటోలో పాసింజర్ ఎవరు లేకపోవడం ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ చాకచక్యంగా తప్పుకున్నారు దీంతో ట్రాఫిక్ విద్యుత్ అంతరాయం కావడంతో ఆర్ పురం పోలీసులు విద్యుత్ సిబ్బంది వేగవంతంగా పనులు చేసి ట్రాఫిక్ సమస్యను విద్యుత్ సమస్యను నివారించారు.

అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలోని హుడ్కో కాలనీలో గణపతి నవరాత్రులు సంధర్భంగా ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన ముందుగా కాలనీలో శ్రీ లక్ష్మి గణపతి ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేకంగా పూజలు చేసి, తీర్ధ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, పోలాకి పిఏసియస్ అధ్యక్షులు, భైరి భాస్కరరావు, నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షులు, శిమ్మ చంద్రశేఖర్, వార్డు మెంబర్లు, బతకల సంతోష్, బోయిన సతీష్, టిడిపి నాయకులు, అడపా చంద్ర శేఖర్, సరిపల్లి మధుసూధనరావు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, దంత త్రినాధరావు, సదాశి వుని రాంబాబు, బలగ ప్రహర్షకుమార్, పుచ్చల కల్పన, మల్లా భూలక్ష్మీ, రావాడ గణపతిరావు, బతకల గోపి, డొంకాన మణికంత, జట్టు కళాసీ యూనియన్ అధ్యక్షులు, నేతింటి జనార్ధనరావు పాల్గొన్నారు.